క్లుప్తంగా

వీరన్న సన్నిధిలో రైతు కమిషన్ చైర్మన్ పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యుడు మేక సునీల్‌రెడ్డి(భూమి సునీల్), రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, భవాని రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేక దామోదర్‌రెడ్డి, బాదావత్ రామునాయక్, సురేష్‌రెడ్డి, సందీప్‌రెె చిత్తనూరి శ్రీనివాస్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వేలంలో లడ్డూ దక్కించుకున్న ముస్లిం



మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామాలయంలో కులమతాలకు అతీతంగా స్థానిక ఏడీఎంఎస్ షోరూం నిర్వాహకుడు రహిమొద్దీన్ లడ్డూ వేలంపాటలో రూ. 45,116లు, హుండీని రూ.15,516లకు దక్కించుకున్నాడు.

లడ్డూ వేలం రూ.41వేలు..

కొత్తగూడ: తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడిని భక్తులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయా గ్రామాల్లో వినాయకుడి చేతుల్లో పూజలందుకున్న లడ్డూ వేలం నిర్వహించారు. కొత్తగూడ జేఎల్ఎన్‌వైసీ ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం చేతిలో ఉన్న లడ్డు మంత్రి సీతక్క కోడలు కుంజ కుసుమాంజలి రూ.41వేలకు వేలం పాడి దక్కించుకున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని లాలుతండాజీపీ ప్రాథమిక పాఠశాలకు చెందిన బోరిగం రాములు మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఈ మేరకు ఇనుగుర్తి మండల కేంద్రంలో ఎంఈఓ రూపా రాణి, కాంప్లెక్స్ హెచ్ఎంలు సన్మానించారు.

విజయవంతం చేయాలి

డోర్నకల్: ఈనెల 12న మహబూబాబాద్‌లో జరిగే టీపీసీసీ సాంస్కృతిక సేన కళాకారుల జిల్లాస్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి వెంకట్రావ్ శుక్రవారం కోరారు.

అన్నప్రసాద వితరణ



అన్నదానం చేస్తున్న ఏసీపీలు

కేసముద్రం: మండలంలోని మహముద్‌పట్నం గ్రామంలో జైశ్రీరామ్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద రిటైర్డ్ తహసీల్దార్ కాసుల రత్నవీరాచారి, కాసుల అశోక్ సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కోరుకొండపల్లికి చెందిన వరంగల్ మామునూరు ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు, హన్మకొండ ఇంటలిజెన్స్ ఏసీపీ మూల జితేందర్‌రెడ్డి, కేయూ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ చొక్కారావు హాజరై, భక్తులకు వడ్డించారు. ముందుగా గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎశబోయిన కేతమ్మ, ఎల్లయ్య, భాస్కర్‌రెడ్డి, కాసోజు యాకాంతాచారి, వెంకన్న, పోలు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి శ్రీలక్ష్మీసాయి గార్డెన్‌లో శుక్రవారం జరిగిన కేసముద్రం మండల లంబాడీల సమావేశంలో సంత్ సేవాలాల్ గురు మహరాజ్ సేవాసమితి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గుగులోతు దస్రూనాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్న, ఉపాధ్యక్షులు దారావత్ బాలునాయక్, గుగులోతు వీరునాయక్, వాంకుడోతు రవి, హుస్సేన్‌నాయక్, రామునాయక్, సహాయ కార్యదర్శులు బానోత్ వీరన్న, భద్రునాయక్, భుక్య వెంకన్న, కోశాధికారి బానోత్ కీమ్మ, సహాయ కోశాధికారి కార్తీక్, సమాచార కార్యదర్శి రాజు ఎన్నికయ్యారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనం

భక్తిశ్రద్ధలతో నవరాత్రి పూజలందుకున్న గణనాథుడిని శుక్రవారం అంగరంగ వైభవంగా భక్తులు వీడ్కోలు పలికారు. ఊరేగింపులు, శోభాయాత్రలు సంబరంగా సాగాయి. చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు నిమజ్జన ప్రాంతాలను పరిశీలించారు. - సాక్షి నెట్‌వర్క్



మానుకోటలో మట్టి గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తురాలు



మహబూబాబాద్ అర్బన్: భీమ్‌రావు నగర్‌లో..



నెల్లికుదురు: నిమజ్జన వేడుకల్లో భక్తులు



కురవి: నిమజ్జనం చేస్తున్న భక్తులు



దంతాలపల్లిలో..



మహబూబాబాద్ రూరల్: అనంతారం గ్రామంలో..



బయ్యారం: నృత్యం చేస్తున్న మహిళలు



గార్ల: గణనాథుడి ఊరేగింపులో..



డోర్నకల్‌లో నిమజ్జన వేడుకలు



కేసముద్రం: పెద్దాయిచెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్



గూడూరు: నిమజ్జన శోభాయాత్రలో నృత్యం చేస్తున్న చిన్నారులు



తొర్రూరు: గణనాథుడిని చెరువులో నిమజ్జనం చేస్తున్న స్థానికులు



గార్ల: పాకాల ఏటి వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు



నర్సింహులపేటలో వినాయకుడి శోభాయాత్ర

యూరియా కొరత తీర్చాలి



మాట్లాడుతున్న అల్వాల వీరయ్య

మరిపెడ రూరల్: యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను తీర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు దాదాపు 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, కేంద్ర ప్రభుత్వం కేవలం 5.20 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసిందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి యూరియా ఇబ్బందుల తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై రైతు కమిషన్ చైర్మన్ ఆగ్రహం



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న చైర్మన్ కోదండరెడ్డి

కురవి: మండలంలోని ఓ రైతుకు సంబంధించిన భూమి వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి ఫిర్యాదు చేశాడు. ఈవిషయమై కురవి తహసీల్దార్ విజయ తనకు తెలియదు అనడం సరికాదని సదరు తహసీల్దార్‌పై చైర్మన్ కోదండరెడ్డి శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశాడు. వీరభద్రస్వామిని దర్శించుకొని బయటకు వచ్చే క్రమంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన జి.వెంకటరెడ్డి అనే రైతు కోదండరెడ్డికి కాగితాలు ఇచ్చాడు. తన పేరుపై ఉన్న భూమి వేరే వ్యక్తిపై ఉన్నదని చూపించాడు. దీంతో అక్కడే ఉన్న తహసీల్దార్ విజయతో రైతు కోదండరెడ్డి మాట్లాడారు. ఆమె తనకు తెలియదు అని సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశాడు.

వేతనాలు సకాలంలో చెల్లించాలి



తొర్రూరు: మున్సిపాలిటీ ఎదుట నిరసన తెలుపుతున్న టీయూసీఐ నాయకులు

తొర్రూరు: మున్సిపల్ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. వేతనాలు రాక ములుగు మున్సిపాలిటీలో కార్మికుడు మృతి చెందడాన్ని నిరసిస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలో నాయకులు వెంకన్న, రామస్వామి, సోమయ్య, వెంకట్రాంనర్సయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

కార్మికుడి మృతికి బాధ్యత వహించాలి

నెహ్రూసెంటర్: ములుగు జిల్లాలో మృతి చెందిన జీపీ కార్మికుడు మహేష్ మృతికి అధికారులే బాధ్యత వహించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం శుక్రవారం పేర్కొన్నారు. జీపీ కార్మికుడిగా కొనసాగుతున్న మహేష్‌కు వేతనం చెల్లించకపోవడంతో అప్పుల కారణంగా మృతి చెందాడని ఆరోపించారు. అధికారులను పలుమార్లు వేడుకున్నప్పటికీ వేతనం చెల్లించలేదని, వేతనం చెల్లించకుండా అధికారులు ఆత్మహత్యకు పురికొల్పారని ఆరోపించారు. జీపీ కార్మికుడిపై చిన్నచూపు చూసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



బయ్యారం: గురువును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



గార్లలో..

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గురు పూజోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. - సాక్షి నెట్‌వర్క్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. 108 ఈఎంటీ బంగారి, పైలట్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన మండల హరీశ్, నూకల అనూష ద్విచక్ర వాహనంపై జిల్లా కేంద్రానికి వస్తున్నారు. వీరి వాహనం కంబాలపల్లి గ్రామం దాటి వస్తున్న క్రమంలో వెనుక నుంచి వస్తున్న కారు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హరీశ్ తలకు తీవ్రగాయాలుకాగా అనూష కుడికాలు విరిగింది. వెంటనే 108 ద్వారా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

వాగులో గల్లంతైన మృతదేహం లభ్యం

గంగారం: గంగారం మండలంలోని పందెం గ్రామానికి చెందిన బచ్చల రవి (42) మూడు రోజుల క్రితం ఉమ్మలేరు వాగులో గల్లంతు కాగా మూడురోజుల తర్వాత రవి మృతదేహం లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పందెం గ్రామానికి చెందిన బచ్చల రవి మూడురోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి నుంచి పొలానికి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇంటిలో వెతికారు. ఈక్రమంలో రవి మృతదేహం వాగులో ఒక చెట్టుకు చిక్కి ఉందని, దీంతో రవి మృతి చెందాడని, కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

ఆరోపణలు మానుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: లంబాడీ రిజర్వేషన్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు భద్రునాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం గిరిజన ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రూప్లనాయక్, రవీందర్‌నాయక్, చంద్రమోహన్, వీరన్న, లింగ, బాలాజీ, రవి, మురళీ పాల్గొన్నారు.

లైసెన్స్ రద్దు చేయాలి

బయ్యారం: యూరియాను అధిక ధరలకు విక్రయించిన మండలంలోని కొత్తపేట దివ్య ఫెర్టిలైజర్‌షాపు లైసెన్సును శాశ్వతంగా రద్దు చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు భిక్షం, వెంకన్న, నర్సింహా, మురళీ, ఐలయ్య పాల్గొన్నారు.

జీపీ కార్యాలయంలో ఆకతాయిల వీరంగం



జీపీ కార్యాలయ ఆవరణలో పగులగొట్టి ఉన్న బీరుసీసాలు

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు, ఆకతాయిలు వీరంగం సృష్టించారు. కొత్తూరు (సీ) గ్రామ పంచాయతీ కార్యాలయం తాళం పగులగొట్టి అందులోకి వెళ్లిన ఆకతాయిత వ్యక్తులు రుణమాఫీ జాబితా ఫ్లెక్సీని చించివేశారు. కార్యాలయంలోకి వెళ్లి బీరు(మద్యం) తాగి సీసాలను అందులో పగులగొట్టారు. కార్యాలయంలో మూత్రవిసర్జన చేశారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అశోక్ సీరోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ సంఘటనపై ఫిర్యాదు అందినట్లు, విచారణ చేయనున్నట్లు శుక్రవారం ఎస్సై సంతోష్ తెలిపారు.

జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు ఊరట



తొర్రూరు: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తొర్రూరు: నిత్యావసర వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం సామాన్యులకు ఊరట కలిగించే విషయమని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గించడాన్ని హర్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు మంగళపల్లి యాకన్న, రవిబాబు, నిమ్మల సంపత్, రవి, శేఖర్, విజయ్‌కుమార్, శ్రీనివాసాచారి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్ కోసం బలమైన అడుగు

పెద్దవంగర: జీఎస్టీ సంస్కరణలతో అందరికీ ఊరట కల్గించిందని వికసిత్ భారత్ కోసం ఇది బలమైన అడుగని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. కొత్త జీఎస్టీ సంస్కరణలను హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మెరబోయిన సుధాకర్, ముద్రబోయిన రాము, మెరుగు సందీప్, తలారి సోమయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, బాలు, అశోక్ పాల్గొన్నారు.

గూడూరు: దసరా, దీ జీఎస్టీ 2.0 అమలును హర్షిస్తూ శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



డోర్నకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



మహబూబాబాద్ రూరల్: దర్గాలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు



నెహ్రూసెంటర్: పండ్లు పంపిణీ చేస్తున్న ఫరీద్

మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థలను చేశారు. పలువురికి పాయసం, పండ్లు పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్

అధిక ధరలకు యూరియా

బయ్యారం: రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుంటున్న వ్యాపారులు అధిక ధరలకు విక్రయాలు జరిపి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామచంద్రాపురంలోని రెండు ప్రైవేట్ షాపులకు 410 యూరియా బస్తాలు రాగా వాటికి గురువారం సాయంత్రం వ్యవసాయశాఖాధికారులు టోకెన్లు ఇచ్చి వెళ్లారు. ఆ తర్వాత యూరియా కట్టల పంపిణీని రాత్రి సమయంలో ప్రారంభించిన డీలర్లు ఒక్క బస్తాకు రూ.266 తీసుకోవాల్సి ఉండగా అదనంగా రూ.244 కలిపి ఒక్కబస్తాకు రూ.500 వసూలు చేసినట్టు కొందరు రైతులు పేర్కొంటున్నారు. యూరియా కొరత ఏర్పడటంతో ధర పెంచిన యూరియాను కొనుగోలు చేయాల్సి వచ్చిందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి రాంజీని వివరణ కోరగా అధిక ధరలకు యూరియా విక్రయం జరిగిన విషయంపై విచారణ నిర్వహిస్తామన్నారు.